**నోటికి చెయ్యి అందకపోతే, పుట్టిన పదోయేటికే శ్రమకీ,సుఖానికీ వున్న దూరం తెలిసిపోయిన పదిహేడేళ్ళ భావి భారత పౌరుడు. లారీ కింద సిమెంటు రోడ్డు చుట్టమంటే కళ్ళు తెరిచి 'ఇప్పుడు నేనేం చేయాలి' అని సమాధానం లేని ప్రశ్న వేసుకున్నాడు.**

ఏదో ఏదో చేసేయ్‌మని చెబుతున్నట్టున్న పోస్టరు బొమ్మమీద పడింది వాడి దృష్టి. ఆ బొమ్మ మీద అమ్మాయి దేశంలో వున్న వల్లి ధనాన్నంతా ఒకే సంచిలోకి కుక్కితే ఎలా వుంటుందో అలా వుంది.

చూడకూడనివన్నీ అటు పైకీ. ఇటు కిందకీ. ఇంకా పక్కలకీ 'ఈ శరీరం నాది కాదు' అనే ఫక్కీలో పారేసుకుని దేశంలో విజాయితీ అంతా చెంబుతో తడుపుకుంటోంది— కుటుంబాన్ని పోషించడానికి— వయస్సు ఇచ్చిన అదృష్టాల్ని.

కాని— ఆ బొమ్మతో— వాడికి— తన ఉనికికంటే చాలాముఖ్యమైన కొత్తసంగతి మనసులో మెదలడం ప్రారంభించింది. కట్టిపడేసినట్టు ఉండ చుట్టుకుని లారీకింద మతిపోగొట్టుకున్నాడు. లారీ శాలూకు డ్రైవరు హారన్ మోగిస్తూ బూతులజపం మొదలెట్టేదాకా లారీ కిందనించి బైటికి రాలేదు వాడు. "నువ్వు చస్తావని కాదు—లేని పోని కేసులో ఇరుక్కొంటే- పోలీసుల చుట్టూ తిరగాల్సొస్తుందని హారనేశాను.ఐనా లారీకింద తొంగోడవేంట్రా నంజికొడకా....!"—నంజుకుతినేస్తానన్న ధోరణిలో డ్రైవరు వాడి చెంపని ఓసారి చెళ్ళుమనిపించి స్టీరింగ్‌ముందు కూచున్నాడు. ఆ దెబ్బకి నత్తి జడిసి కుదేలైపోలేదు. ఆ నిషానికి ఆ రకం అద్దె కాకపోతే ఇవ్వడానికి వాడికేముంది! ఫుట్ పాతైతే పోలీసోళ్ళ గొడవ.. రౌడీల బెడద....నడిరోడ్డుమీద ఒచ్చేపోయే బళ్ళు. ఆ రాత్రంతా అందుకే నత్తి లారీ కింద పడుకుని జీవితాన్ని ఓరోజు పొడిగించుకున్నాడు. లారీ వెళ్ళిపోయింది. "ఈ రోజు ఎలా బతకాలి!" అనుకోడానికి వాడు స్వతంత్ర భారత దేశపు నడిరోడ్డు మీద మిగిలిపోయాడు. కాని వాడలా అనుకోలేదు.

ఎదురుగా పెద్ద పెద్ద సైజుల్లో వాడి నేల వాడే మరిచిపోడానికి ఎన్నో పెద్దపెద్ద విషయాలు. ఈమధ్యనే వాడి ఆలోచనల్ని ఖరాబు చేస్తున్న విషయాలు... కడుపులో ఆకలిని కూడా మరిపించచేస్తూ మురిపిస్తున్న విషయాలు.

ముందు ఏదన్నా చోటు వెతుక్కోవాలి. ఇరానీ హోటల్లో అమ్మేదు కాక రోజుల తరబడి మిగిలిపోయిన సమోసాలు నత్తి చూస్తుండగా చెత్తకుండీలోకి వచ్చిపడ్డాయి.

కుండీమీదికి దూకి నోటికందినంత కరిచి పట్టుకుని పార్కులోకి హుషారుగా నడిచిందో బక్క కుక్క.

దాని అదృష్టానికి అసూయపడుతూ ఆ వెనకే నడిచాడు వాడు. పార్కులోకి నత్తి లాంటి వాళ్ళు చిన్నవాళ్ళూ,పెద్దవాళ్ళూ చేరుతున్నారు. ఓ ఇద్దరు వీధి దీపాల స్తంభం దగ్గర రాత్రి మరకల్ని ఏరేసుకునే ప్రయత్నంలో ఉన్నారు.

వచ్చేపోయే వాహనాలతో చౌరాస్తా వాడికి విశ్వరూపం చూపిస్తోంది.

పార్కులో ఎంగిలి బీడీ ముట్టించి వాడు కూర్చున్నాడు. బీకి రుచి కరకరమంటూ కడుపులోకి దిగుతోంది. రోడ్డు మీద స్కూలుపిల్లల సందడి ఎక్కువైంది. నిండుగా బట్ట కట్టుకోనక్కరలేని సమాజం ఇంకా రాలేదని తెలియని ఓ తెలుగింగ్లీషమ్మాయి అందం. కదలికలు వాణ్ణి చచ్చిన మగాడిని చేసి పారేశాయి. చూపులతో ఆమెని వెనకనించే గుచ్చుతున్నాడు. హోర్డింగ్ మీద బొమ్మ వాడి సాహసానికి మార్కులు వేస్తోంది.

వాడి నోట్లోంచి నీల రాబోయి ఆకలి నీరసానికి నోట్లోనే ఆగిపోయింది.

* * *

అది రాజధానిలోని అతిముఖ్యమైనరోడ్డే. కాని మొన్న ఆర్ అండ్ బి వాళ్ళు వేసిన రోడ్డుని నిన్న డ్రయినేజీవాళ్ళు ఓ ప్రక్కతవ్వేయగా ఈ వేళ ఎలక్ట్రిసిటీవాళ్ళు మరో పక్క తరతం పట్టడం ప్రారంభించారు. ఓ సైకిల్‌ని గుద్దుకోబోయి, ఓ బాటసారిని ఢీకొట్టబోయి వెంట్రుక వాసిలో సైకిల్ వాలాకీ, బాటసారికీ ప్రాణభిక్ష పెడుతూ ఆ ట్రాఫిక్ జామ్‌నించి సర్రున దూసుకుపోయిందో కుర్ర స్కూటర్. వెనకబడ్డ వాళ్ళంతా దాన్ని వెనక నించి దుమ్మెత్తిపోశారు.


అంతలో మినిష్టరుగారికారు ఆ ట్రాఫిక్ జామ్ దగ్గర ఆగింది.

సరిగ్గా ఆ గందరగోళానికి మరో గందరగోళాన్ని కలుపుతూ ఏవో అరుపులూ, కేకలూ వినిపించాయి.

"నశించాలి....వర్ధిల్లాలి....డౌన్ డౌన్... జిందాబాద్.... ముర్దాబాద్" అన్న నినాదాలూ కలిసిపోయి అలజడిగా దూసుకొచ్చాయి నడిరోడ్డు మీదికి.

మంత్రి కారుని పోలీసులు వెంటనే కార్డన్ చేశారు. ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్న వాళ్ళంతా వెనక్కి తిరిగి ఆ ఊరేగింపులో అంతమంది ఆడాళ్ళని ఒక్క దగ్గర చూడగానే సగటు భారత పౌరులయిపోయి కళ్ళతో చూస్తూ.మనసుతో కొలతలు వేస్తూ చెడ్డ ఇదై పోతున్నారు.

మంత్రికి పచ్చి వెలక్కాయ నోట్లో పడ్డట్లయింది ఆ ఊరేగింపు చూడగానే. అది తమ ఇంటికేనని గంట ముందుగా తెలుసుకుని ఇలా బయల్దేరారు అమాత్యులు — కౌన్సిల్ చేసుకున్న సభని అర్జంటుగా-



# నగరంలో రోడ్డు




పి. శ్రీనివాస శాస్త్రి

ఆపద్ధర్మంగా.

ప్రజాస్వామ్య పోలీసులు మంత్రికారుని ఆ జామ్‌నించి తప్పించడానికి ప్రజల్ని లాఠీలతో అటూ ఇటూ నెట్టుతున్నారు.

సరిగ్గా దేశ పరిస్థితిలా పు లు ము డు గా తయారైంది దృశ్యం.

మంత్రిగారిని సభకి పట్టుకుపోతున్న పెద్ద మనుషులిద్దరు చేతులు నులుముకుంటూ "అకాకో అకాకోవిచ్" మార్కు నవ్వు నవ్వుతూ "ఇందాకా మీ దగ్గర కొస్తున్నపుడు ఈ రోడ్డు బాగానే వుందండి...." అన్నారు.

ఈ దారిలో తీసుకొచ్చిన పొరబాటు తమ నెత్తిన పడుతుందేమోనని మోటర్ బైక్‌మీద పోలీసాఫీసరు చెడ్డ కంగారై పోయి "ఇక్కడిందాకా ఏదో యాక్సిడెంట్ అయినట్లుంది మేడమ్! లేకపోతే ఇంత ట్రాఫిక్ జామ్ ఉండేదికాదు" అన్నాడు.

వాటంతటవే పరిష్కారం కావాలి తప్ప అదిలించి బెదిరించి లాఠీలతో నెట్టి పరిష్కరించడం కుదరని సమస్యల్లో ట్రాఫిక్ జామ్ అనేది ఒకటి అని అక్కడ రుజువవుతోంది

మంత్రి ఎక్స్‌ప్రెషన్ దొరకని నవ్వు నవ్వి "ఊరేగింపుని గుర్తించకుండా చవర్లెట్ ఏగి చకచక ట్రాఫిక్ జామ్ మధ్య నుంచి ముందుకు నడవడానికి సాహసించింది. ఎస్కార్ట్ జీపు అయోమయంగా ఫాలో అయ్యింది.

అలనాటి రాణివాసపు స్త్రీలా మంత్రి సుభద్రాదేవి ఎంతో సుకుమారంగా. రెండు

మూడు శాఖల బరువుతో భారంగా కానీ హుందాగా అన్నిటికీ మించి చాలా అందంగా ఉంది. ఆ జనం మధ్య ఆవిడ ఔట్ డోర్ షూటింగుకు వచ్చి ఇరుక్కుపోయిన సినిమా స్టారులా మెరిసింది తన వేషంలో.

ఆమె అలా ఇరుక్కుపోయిన ఊరేగింపుకి ఓ కారణం ఉంది. ఆ రోజు పేపర్‌లో పడిన ఓ వార్త స్త్రీ జనాన్ని రెచ్చగొట్టింది. ఆ వార్తని కొన్ని పత్రికలు యాంకర్ చేశాయి కొన్ని బాక్సు కట్టి ప్రముఖంగా ప్రచురించాయి. కొందరు కాఫీ తాగుతూ ఆ వార్త చదివి మళ్ళీ కాఫీరుచిలో పడిపోయారు. దేవికాదేవి మాత్రం అట్టుడికి పోయింది. ఆవిడ పిడికిలి బిగుసుకుంది. తమ ఉనికి తమకే గుర్తుండని స్త్రీలు మినహాయిస్తే ఆలోచించి ఉద్యమించగల స్త్రీల సంఖ్య అంత తక్కువేమీ కాదు మహిళా వేదిక నాయకురాలిగా దేవికాదేవి అందరినీ నిమిషాలమీద కూడగట్టింది. అంతా కలిపితే నూటయాభై మంది స్త్రీలు. మంత్రి సుభద్రాదేవి ఇంటికి బిగించిన పిడికిళ్ళతో బయలుదేరారు. ఇంతకీ ఆనాటి పేపర్లు ప్రముఖంగా ప్రచురించిన వార్తలో సుభద్రాదేవి ఉవాచ ఇది:

"విదేశీయులు- అరబ్బులు కానివ్వండి మరెవరైనా కానివ్వండి. మన ఆడపడుచుల్ని పెళ్ళి పేరుతో విదేశాలకి అపహరించుకుపోతే ప్రభుత్వం చేయగలిగిందేముంది? ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకుంటే అది సమస్య కానేకాదనీ. ఓ పరిష్కారమనీ తడుతుంది. భారతదేశంలో కంటె విదేశాలలో జీవన పరిస్థితులు బాగుంటాయి. అసలు చదువుకున్న స్త్రీలు సంకోచాలు మాని ఇలా విదేశీయులని పాణిగ్రహణం చేసే స్థాయికి ఎదగాలి. దాని వల్ల నిరుద్యోగ సమస్య కొంతవరకూ తగ్గుతుంది. విదేశీ మారకం నిల్వలు పెరిగే అవకాశం లేకపోలేదు-!!!"

ఆ ప్రకటన అంత గొడవ చేస్తుందని సుభద్రాదేవి అనుకోలేదు. పొద్దున్నే పది న్నరన్నా కాకుండానే మొట్టమొదటి చివాట్లు బడే వజీర్ నించి వచ్చిపడ్డాయి. "నన్ను పదవిలల్లో ఉండనిస్తరా లేదా?' ఏందమ్మా ఆ కూతఃజర ఉపన్యాసం ఇచ్చే ముందు సమజ్ జేసుకుని మాట్లాడుండ్రి. మిమ్మల్నందరిని క్యాబినెట్ల బెట్టుకొని ఎట్లా సస్తసమ్మా నేను. నా ఇజ్జత్ దీసపారేస్తున్నరు-" సుభద్రాదేవికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఫోన్‌లో అరిచి అడిగేసేడు బడేవజీర్. "ఏదో జరగబోతోంది" అనుకుంది అప్పుడే సుభద్ర. పేపర్లో పడ్డ తన ప్రసంగానికీ. ముఖ్యమంత్రి చివాట్లకీ మధ్య మరింకేదో చాలా పెద్ద విషయం జరిగి ఉంటుందని ఆవిడ గ్రహించింది. సెక్రటరీ నిమిషాల్లో ఆ విషయం ఏమిటో చెప్పేసింది.

సుభద్ర ప్రకటనకి నిరసనగా మహిళా వేదిక తాలూకు దేవికాదేవి ఆధ్వర్యంలో మహిళల ఊరేగింపు ప్రారంభమైన సంగతీ. ఆ ఊరేగింపు సుభద్ర ఇంటికే వస్తున్న సంగతీ. కిం కర్తవ్యం?! అనుకుంది సుభద్ర.

ఉపాయం కూడ సెక్రటరీ చెప్పేసింది.

"మేడమ్! ఈ ఉదయం రిబ్బను కత్తిరింపు సభ ఓటిమీరు కాన్సిల్ చేసుకున్నారు గుర్తుందా? మీరాసభకి రావటంలేదని ఆర్గనైజర్స్‌కి ఇంకా నేను చెప్పలేదు. అయామ్ ఎక్స్‌పెక్టింగ్ ఎ కాల్ ఫ్రమ్ దెమ్. మీ రొస్తున్నారని చెప్తాను."

"ఆ సభకీ. నే నడిగిన ఉపాయానికీ సంబంధం ఏమిటి?"

"వెంటనే మీరు ఆ సభకి వెళ్ళిపోతే మీ ఇంటిముందు దేవికాదేవి ప్రదర్శనచేయడం మీరు క్షమాపణ చెప్పాల్సి రావడం ఈ గొడవలన్నీ తప్పుతాయి. ఇన్ యువర్ ఆబ్సెన్స్ పోలీసులు హెవీ హాండ్‌తో దేవికాదేవిప్రదర్శనని చెదరగొట్టేయొచ్చు."

'బ్యూటిఫుల్ ఐడియా' అంటూ మంత్రిణి నవ్వు ఒలిపించింది. వెంటనే కాలకృత్యాలు తీర్చుకుని కాశ్మీర్ సిల్కుచీర కట్టుకుని స్లీవ్‌లెస్ మాచింగ్ బ్లౌజు వేసుకుని కూర్చుంది. హెయిర్ స్టయిలిస్ట్ కోసం ఎదురు చూసే టైము లేక బాబ్డ్ హెయిర్‌ని చిన్న రిబ్బనుతో సింపుల్‌గా ముడివేసుకుంది కాన్సిల్ చేసుకున్న సభకు ఆదరా బాదరా బయల్దేరింది.

కాని మధ్యలోనే దేవికాదేవి ప్రదర్శన ఎదురైంది. మంత్రిని చూడగానే నినాదాలు మిన్ను ముట్టాయి. అంతలో ట్రాఫిక్ జామ్. సుభద్రాదేవి తన కారు దిగి ప్రజాస్వామ్యం అంటే మంత్రిగారు కూడా నడవడమే కాబట్టి నాలుగడుగులు వేసి మళ్ళీ కారు ఎక్కబోతుండగా ఎక్కడినించో విసురుగా వచ్చి ఆమె నడుముకు తగిలింది సూదంటురాయి. 'అమ్మో' అని గావుకేక వేయకుండా ఉండలేకపోయింది సుభద్ర. సెక్రటరీ పడపోబోతున్న ఆమెని జబ్బ పట్టుకుని నిలబెట్టి జీప్‌లోకి ఎక్కించింది.

ఆ సంఘటనతో పోలీసులు వెంటనే

## సాహితీ క్విజ్

1. 'కలకల నవ్వినట్లు తెలి గన్నుల నిక్కము చూచినట్లు' అనే పద్య పాదం ఏ గ్రంథంలోది? రచయిత ఎవరు?
2. 'కలకల నవ్వునట్లు తమకంబున గన్గవ విచ్చి భూస్థలిన్' అనే పద్యపాదం ఏ గ్రంథంలోది? రచయిత ఎవరు?
3. 'మహాభారత సంహితాచరణ బంధురుడయ్యె జగద్ధితంబుగన్'-అన్న రచయిత ఎవరు?
4. స్వర్గానికి నిచ్చెనలు' అనే నవలను వ్రాసిన కవిసామ్రాట్టు
5. తొలి తెలుగు నవలగా ప్రసిద్ధమైన కందుకూరివారి నవలా కాలం
6. 'మల్లికా గుచ్ఛము' పేరుతో తొలి తెలుగు కథానికలు వ్రాసినవారు
7. 'గులాబీ అత్తరు' అనే ప్రముఖ కథానిక వ్రాసినది
8. 'హంపీ కన్యలు' వ్రాసినది
9. 'ఆనంద భవనము' అనే కథను వ్రాసినది
10. గురజాడవారి ఏ రచనలు కథానికా రచనకు నాందిపలికాయి?

(నిర్వహణ: ఎం. డి. సౌజన్య)

### సమాధానాయి

1. (ప్రభావతీ ప్రద్యుమ్నము) సూరన.
2. (కుమార సంభవం) నన్నెచోడుడు.
3. నన్నయ
4. విశ్వనాధ సత్యనారాయణ.
5. (రాజశేఖర చరిత్ర) 1878
6. మాడపాటి హనుమంతరావు (1911)
7. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
8 చలం.
9. వేలూరి శివరామశాస్త్రి
10. 'ఆణిముత్యాలు'

# సంఖ్యా వినోదం

1, 2, 3, 4, 5, 6, 7, 8, 9—ఈ అంకెలన్నిటిని-ప్రతిదానిని ఒకసారిమాత్రం ఉపయోగించి వివిధ గణిత పరికర్మలద్వారా, 100కు సమానం చేయడం చాలా సరదాగాను, మెదడుకు పదును పెట్టేదిగాను వుంటుంది. ఈ అంకెలను ఆరోహణ క్రమంలో గాని, అవరోహణ క్రమంలో గాని వ్రాసినప్పుడు మరింత చోద్యంగా వుంటుంది. అటువంటి సమీకరణాలు కొన్ని ఈ దిగువ ఇవ్వబడినవి.

$$1+2+3+4+5+6+7+(8\times 9) = 100$$
$$1+(2\times 3)+4+5+67+8+9 = 100$$
$$(1\times 2\times 3\times 4)+5+6+(7\times 8)+9 = 100$$
$$1+2+34-5+67-8+9 = 100$$
$$12+3-4+5+67+8+9 = 100$$
$$98+7-6+5-4+3-2-1 = 100$$
$$98-76+54+3+21 = 100$$
$$123-4-5-6-7+8-9 = 100$$
$$123-45-67+89 = 100$$
$$123+45-67+8-9 = 100$$
$$(1+2-3-4)\times(5-6-7-8-9) = 100$$
$$(1\times 2)-3!+4!+56+7+8+9 = 100$$

3! (సంఖ్య ప్రక్కన ఆశ్చర్యార్థకం) అంటే $1\times 2\times 3$ అని అర్థం. 4! అంటే $1\times 2\times 3\times 4$ అని అర్థం.

అంకెలు అవరోహణ క్రమంలోగాని, ఆరోహణ క్రమంలోగాని లేకుండా రాయబడిన కొన్ని సమీకరణాలు :

$$1^5+2+4+6+(3\times 8)+(7\times 9) = 100$$
$$(7-5)^2+96+8-4-3-1 = 100$$
$$2^3+91+74-8-65 = 100$$
$$3^4+19+2-6+5-8+7 = 100$$
$$\frac{3\times 4}{2}-1+(5\times 6)+(7\times 8)+9 = 100$$
$$94\frac{1578}{263} = 100$$

ప్రశ్న (17) : 1 నుంచి 8 వరకుగల అన్ని అంకెలను ఉపయోగించి 100 రాయండి.

ప్రశ్న (18) : తెలుగులో మొట్ట మొదటి గణితశాస్త్ర గ్రంథాన్ని వ్రాసిన కవి ఎవరు ?

## తెలుసుకోండి

$\sqrt{2}$ ను $\frac{p}{q}$ రూపంలో రాయలేమని కనుగొన్నది పైథాగరస్. కాని దీన్ని ఋజువు చేసింది యూక్లిడ్ అనే గ్రీకు గణితశాస్త్రవేత్త. ఇటువంటి సంఖ్యలను కరణీయ సంఖ్యలు (Irrational numbers) అంటారు.

## 13-1-84 సంచిక ప్రశ్నలకు జవాబులు

ప్రశ్న (15) : లీలావతీ గణితాన్ని ఆంధ్ర పద్యానువాదం చేసింది తరకమళ్ళ వేంకటకృష్ణారావు.

ప్రశ్న (16) : "ఒక త్రిభుజంలో రెండు భుజాలు సమానమైతే, ఆ భుజాల కెదురుగావున్న కోణాలు సమానము" ఈ సిద్ధాంతాన్ని బ్రిడ్జి ఆఫ్ ఫూల్స్ అనీ బ్రిడ్జ్ ఆఫ్ యాసెస్ అనీ అంటాపు. మధ్య యుగంలో యూరప్‌లో విద్యార్థులు డిగ్రీ సంపాదించటానికి లేటిన్ భాషలోవున్న యూక్లిడ్ గణితశాస్త్రగ్రంథం 'ఎలిమెంట్స్'ను చదివేవారు. వారు యీ సిద్ధాంతం దగ్గరకు వచ్చేసరికి కొంచెం యిబ్బందిపడేవారు. ముఖ్యంగా మంద బుద్ధులకు ఈ సిద్ధాంతం కొరకరాని కొయ్యగా తోచేది. అందువల్ల ఈ సిద్ధాంతాన్ని బ్రిడ్జి ఆఫ్ ఫూల్స్ అనీ, బ్రిడ్జి ఆఫ్ యాసెస్ అనీ అనేవారు. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. నేటి గ్రంథాలలో యీసిద్ధాంతం ఋజువును సరళం చేశారు. అయినా ఈనాటికీ యూక్లిడ్ ఇచ్చిన ఋజువే అందంగా వుంటుంది.

—జగన్మోహనరావు

రంగంలోకి దిగారు. లాఠీలు గాల్లోకిదిగాయి. ట్రాఫిక్ జామ్ దగ్గర ఆడ, మగ తేడా లేకుండా అందరి మీదా లాఠీలు నాట్యం చేశాయి. ఫ్రీని కించపరిచే సంస్కృతి నశించాలంటూ ఊరేగింపులోంచి నినాదాలు మిన్నుముట్టాయి. లాఠీచార్జి వార్త కార్చిచ్చులా నిముషాల్లో వ్యాపించి విద్యార్థులు క్లాసులు బహిష్కరించారు. సెక్రటేరియేట్ దగ్గరకి ర్యాలీ బయల్దేరింది.

* * *

పార్కులో చెట్టుచాటున తప్పు చేసిన వాడిలా వణికిపోతున్నాడు సత్తి. ఆ పని ఎలా చేశాడో వాడికే తెలియదు. ఎందుకు చేశాడో అంతకంటే తెలియదు. తను రాయి విసిరింది ఎవరిమీదో కూడా చెప్పలేడు. పోలీసోళ్ళు లాఠీంతో జనాన్ని బాదుతూంటే మాత్రం వాడికి వణుకుపుట్టింది. అనక ఎంత పెద్ద ప్రమాదం తప్పిపోయిందో తెలుసుకుంటే ఓ పక్క ఆనందం, ఓపక్క గుండె దడ పట్టుకున్నాయి.

"ఎదవన్నరెదవా- నువు రాయి ఇసిరింది ఎవుళ్ళమీదో తెలుస్రా నీకు-?"—భయంతో తలెత్తి చూసినవాడికి ఎదురుగుండా విష వృక్షంలా రాంభోశిగాడు కనిపించాడు.

రాంభోశివాడి కంటె చాలా పెద్దాడు. హైదరాబాదు రోడ్లని గత రెండు దశాబ్దాలుగా సొంతం చేసుకున్నవాడు రాంభోశి. కొన్నాళ్ళు హోటల్లో స్వీపర్‌గా, కొన్నాళ్ళు వర్కుషాపుల్లో, కొన్నాళ్ళు లారీలవాళ్ళతో పనిచేసి చెత్తకుండీలే శ్రీరామరక్ష అని అర్థం చేసుకుని చెత్తకుండీ సన్యాసం స్వీకరించాడు పదిహేనేళ్ళ క్రితం. ఇందులో వున్న ప్రమాదాలు, కష్టాలన్నీ రాంభోశి అనుభవించాడు.

ఎప్పుడన్నా అల్లర్లు, మతకలహాలు జరిగినపుడు రాంభోశిలాంటి 'రోడ్డురాజుల్ని' లారీల్లో కుక్కి పట్టుకుపోతుంటారు పోలీసులు. ఇదిగో ఇంత మందిని అరెస్టు చేశాం అని అల్లర్లతాలూకు సంతుబాధ్యతవదిలించుకోవటం కోసం జైల్లో జెయిలర్లు భయపడే పెద్దపెద్ద కేడీలకి వీళ్ళు జీతభత్యంలేనినౌకర్లు. ఒకోసారి ఖైదీలకి తిక్కరేగినపుడు వీళ్ళని తంతూ వుంటారు. జెయిలర్లకి చెప్పుకొంటే వాళ్ళు తమ సంతు ప్రతాపం వీళ్ళమీద చూపిసూ ఉంటారు. అన్నింటి కన్నా ముఖ్యమైన బాధ మరోటుంది. రాత్రిళ్ళు కొంతమంది మగఖైదీలకి 'కోరిక' కలిగినప్పుడు చూపులకి పరవాలేని రాంభోశి లాంటి "చిరిగిన బట్టల్లో స్టూడెంటు కుర్రాళ్ళ"లా కనిపించే వాళ్ళని సప్లయ్ చేస్తుంటారు రహస్యంగా.

ఆ రకంగా రాంఛోళీ చెత్తకుండీ మనుషుల్లో సీనియారిటీ సంపాయించాడు.

రాంచోళీకి కోపం వస్తే కుర్రాళ్ళని తన్నుతూ వుంటాడు. పోలీసులు పట్టుకుపోడాని కొచ్చినప్పుడు తను తప్పించుకుని తనకి బదులుగా ఓ నలుగుర్ని అప్పగిస్తూ వుంటాడు. ఆ రకంగా పోలీసులతో స్నేహం పెరిగి రాంచోళీ చెడాల్సినంత చెడ్డాడు.

"నువ్వు రాయి ఏసింది ఎవురిపైదో తెలుసంట్రా? అని రాంఛోళీ వేసిన ప్రశ్నకి అందుకే సత్తి అదిరిపోయాడు.

"నాకు తెల్వదు బాంచను" అన్నాడు. వాడు మరీ ముడుచుకుపోతూ.

"మంతిరి మీద రాయేసావురా నువ్వు లమ్మీ కొ...." సత్తికి అర్థంకాలేను. ఒక్కసారిగా ఏడుపు లంకించుకున్నాడు. రాంఛోళీ పెద్దగా నవ్వడం మొదలెట్టాడు.

"అసలెందుకు సేసానా శతోర్కరీ పని?" పోలీసాఫీసర్లా ఉరిమాడు రాంఛోళీ.

ఏడుస్తూనె సత్తి వేలెత్తి రోడ్డు మీదికి చూపించాడు.

రోడ్డు పక్క చెత్తకుండీకీ, ఉచ్చల దొడ్డికీ మధ్యన మనిషికి మరో ఆలోచన రానివ్వకపోవడమే ధ్యేయంగా కనపడుతున్న పెద్ద హోర్డింగ్....

రాంచోళీకి అర్థంకాలేదు.

* * *

క్లాసులు బాయ్‌కాటవటంతో రాధ ఇంటిముఖం పట్టింది సంతోషంగా. రాధ బ్రిలియంట్ స్టూడెంట్. తండ్రి మెడికల్ రిప్రజెంటేటివ్. ఎప్పుడోగాని ఆయన ఇంట్లో ఉండడు. తల్లి ఆమెకి బుద్ధితెలిసినప్పటినించీ మంచం మహారాణి. పెళ్ళి కెదిగిన ఒక చెల్లెలు. ఎప్పుడూ పరీక్షలు తప్పే ఓ తమ్ముడూ, కుటుంబం ఆర్థికావసరాలు తీర్చే స్తోమతు లేని నిరుద్యోగి అన్నయ్య ఆమెకున్నారు. ఆ పూట తెల్లవారుజామున తల్లికి దగ్గూ, ఆయాసంముంచుకువచ్చిమంచంమీదబాధతో ఉంగలు చుట్టుకుపోయింది. తండ్రి క్యాంప్ కెళ్ళాడు రాత్రి ఎక్కడో పీకదాకా తాగొచ్చిన అన్నయ్య ఎంతలేపినా నిద్రలేవలేదు. తలన్నా దువ్వుకోకుండా, నోరైనా కడుక్కోకుండా వీధి చివర డాక్టర్ దగ్గరకి పరిగెత్తింది రాధ. ఆ సమయంలో అంత పొద్దున్నే తల కూడా దువ్వుకోకపోయినా అంత అందంగావున్న అమ్మాయి ప్రాధేయపడ్డంతో డాక్టరుగారు టిఫినయినా పూర్తి చెయ్యకుండా వచ్చి ముసలావిణ్ణి పరీక్షించారు. తరవాత కాంపౌండరుచేత మందులు కూడా పంపించారు. మధ్యాన్నం ఓసారి వచ్చి ఎలా వుందో చెప్పమ్మాయ్ అని ఇంగ్లీషులో అని వెళ్ళిపోయారు. మందు తిన్నతరవాత తల్లికి కాస్త ఆయాసం ఉపశమించడంతో ప్రాక్టికల్స్ ఉన్నాయని కాలేజీకి వచ్చింది రాధ. చెల్లెల్ని తల్లికి సాయంగా ఉంచి.

తీరా ఆ రోజు కాలేజీ లేకపోవడం ఆమెకి కాస్త తెరిపినిచ్చినట్లయింది. ఇంటి దగ్గర తల్లిని చూసుకోవచ్చు రేపట్నించి తమ్ముడి పరీక్షలు. వాణ్ని చదివించొచ్చు.

"సెక్రటేరియట్ దగ్గర డెమాన్‌స్ట్రేషన్-నువ్వు రావాలి" అంది గిరిజ "సారీ" అంది తను. గిరిజకోపం వచ్చింది. గిరిజ కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీ.

"క్లాసులు బాయ్‌కాట్ చేసింది ఇంటి దగ్గర కులాసాగా గడపడానిక్కాదు. ఈ వేళ పేపరు చదివావా నువ్వు. పోనీ మంత్రి సుభద్ర ప్రకటనకి ప్రొటెస్ట్‌గా బయల్దేరిన దేవికాదేవి బృందంమీద లాఠీచార్జి జరిగింది తెలుసా...."

"సారీ ... గిరిజా.... మా అమ్మకి ఒంట్లో బాగోలేదు. తమ్ముడికి పరీక్షలు ..." అటు సెక్రటేరియట్‌కా, ఇటు ఇంటికా అని ఆలోచిస్తూనే చెప్పింది రాధ.

"ఫస్టు మార్కులు తెచ్చుకోవడం కాదు. అసలు చదువు అదికాదు" అంది గిరిజ నిష్ఠూరంగా.

"సారీ" అంది రాధ మరోసారి ప్రదర్శనలో పాల్గొనాలనే మనసు పీకుతోంది. కాని ఇంటిదగ్గర తన అవసరం ఎంత వద్దనుకున్నా గుర్తొస్తోంది. గిరిజ ఎదుటి నుంచి సాధ్యమైనంత తొందరగా వెళ్ళిపోవాలని అనుకుంది రాధ. కాని బస్సుకి కూడా డబ్బుల్లేవు. మెల్లిగాకానీ ఆత్రంగా ఇంటికి నడక ప్రారంభించింది.

* * *

"ఈ బుష్కోట్లు, ఫాంట్లూ ఏసుకుతిరిగే స్కూలుగరల్స్ సంగద్దె లుసా ఒరే...."

చెత్తకుండీ పరిశ్రమ అందించిన సరుకుతో ఇద్దరూ కడుపునింపుకున్నాక రాంచోళీ గాడు అడిగాడు సత్తికి రాంచోళీ ఈవేళ కొత్తగా కనిపిస్తున్నాడు. "తెలీదు బాంచను" అన్నాడు జవాబుగా వాడు.


"ఆళ్ళంతా అదిగో బోరుడుమీన బట్టలిప్పుకొంటుంది సూశావా.... ఆ చినేమాస్టారు....దానిలాటోళ్ళే నేను చాలా సార్లు రుచి చూసా" రాంచోళీకి అబ్బిన గొప్పతనం తలుచుకుని సత్తి అసూయ పడ్డాడు

"రుచి చూడ్డం అంటే ఏటి? బాంచను" అని అడిగాడు వినయంగా మనపంతా రాంచోళీ చెప్పబోయే దానిమీద లగ్నంచేసి.

"అంతా ఇంతే సానా వీజీ...." ఓ చేతి రెండు వేళ్ళు గుండ్రంగా తిప్పి రెండో చేతి చూపుడు వేలు ఆడిస్తూ విషయం బోధపరిచాడు గురువు.

"అసలు ఆడోళ్ళంతా అంతే. ఆళ్ళనందుకే పుట్టించాడు దేవుడు." రాంచోళీ నేలమీద చిరుగుల తువ్వాలు పరుచుకుని మధ్యాహ్న నిద్ర కుపక్రమిస్తూ గట్టిగా ఆవలించి తేల్చేసాడు.

ఆ మాటలు సత్తి మనసులో అజ్ఞానానికి



భోగి మంటలు

ఫోటో: ఎన్. శివన్నారాయణ

ఆజ్యం పోయడం ప్రారంభించాయి. రోడ్డు మీద పోస్టరు బొమ్మని చూపించిన తరువాత అవుననిపించింది. పోస్టరు బొమ్మ కూడా అవునవునని వాడికి తేల్చి చెప్పేసింది. హఠాత్తుగా వాడిలో సంచలనం. పార్కు బైటికి నడిచాడు హోర్డింగులు. పోస్టర్లు లెక్క పెట్టుకుంటూ.

రోడ్డంతా కన్నుల విందుచేస్తూ బొమ్మలు బొమ్మలు ... అందాలు.... అందాలు....

వాటిలో సెగలు.... పొగలు....

మొదటిసారి రోడ్డుమీదజనంలో అందాలు వెతికాడు.

పొగలు.... సెగలు....

పోస్టర్లమీద. గోడల మీద. హోర్డింగ్‌ల మీద బొమ్మలన్నీ ప్రాణం పోసుకుని కళ్ళ ముందు నడుచుకుంటూ పోతున్నాయి

సత్తి అలసిపోయేదాకా తిరిగి. పార్కులోకి వచ్చి గుర్రుకొడుతున్న రాంచోళీ పక్కన పడుకుని నిద్రపోయాడు. అర గంట తరవాత కళ్ళు తెరిచేసరికి పక్కన రాంచోళీ లేడు.

జేబులు తడుముకుంటే రెండు ఎంగిలి సిగరెట్లు. ఇరవై పైసలు చిల్లర లేవు

ఇరానీ హోటల్ వాళ్ళు కుండీలో పారేసిన టీ గుండని కొబ్బరి చిప్పల్లోకి పిండి ఆ టీ బొట్లని ఐదైదు పైసలకి కుర్రాళ్ళకి అమ్మి సంపాదించిన డబ్బు.... రెండురోజుల్నించీ దాచుకున్న డబ్బు.

నీరసంగా లేచి రాంచోళీని వెతుక్కుంటూ బయలుదేరాడు.

పార్కులోనే ఓ పొదచాటున చెట్టుకు చేరగిలబడి కునుకుతీస్తూ కనిపించాడు రాంచోళీ.

సత్తి తన ఇరవై పైసలకోసం రాంచోళీ జేబులో చెయ్యి పెట్టాడు. సిగరెట్ దొరికింది. ఎంగిలిది కాదు. కొత్త సిగరెట్టు! తన ఇరవై పైసలు సిగరెట్‌గా మారిపోయాయని తెలుసుకుని మరింక ఆలోచించకుండా తీసి జేబుల్లేని చిరుగుల చొక్కాలో ఎక్కడ దాచాలో తెలియక నోట్లో పెట్టుకున్నాడు సత్తి అప్పుడు చూశాడు- రాంచోళీగాడి రెండో జేబులోంచి బైటికి జారి వున్న చాకుని.

దాని తళతళతో సమంగా సత్తి కళ్ళు మెరిసాయి

జాగ్రత్తగా చాకు తీసి నోట్లో సిగరెట్ మళ్ళీ రాంచోళీ పక్కన పెట్టేశాడు- "ఎంగిలి సిగరెట్ బతుకు- నీకు తప్పు లేదు గురువా" అనుకుంటూ.

చాకుని నిక్కర్ క్రింద బొడ్డు దగ్గర దాచేసి హుషారుగా పరుగుతీశాడు నగరంలో మరో మూల రాంచోళీకి దూరంగా— అచ్చం రాంచోళీలా మగాళ్ళా బతకడానికి.

* * *

రాధ చాలా వేగంగా ఆత్రంగా నడుస్తూ వస్తోంది. అమ్మ ఆయాసం. తమ్ముడి పరీక్ష.... నాన్న క్యాంపు....

* * *

వాడు రాంచోళీకి దూరంగా పరుగు పెడుతూ వచ్చేసిన తరవాత ఆయాసపడుతూ నిలబడిపోయాడు.

తనని కనక రాంచోళీ ఇప్పుడు చూశాడంటే ఈ కత్తి లాక్కుని తనని చితక తన్నడం ఖాయం.

వాడు రాంచోళీకి దూరంగా పరిగెట్టినా రాంచోళీకి దూరం కాలేకపోయాడు వాడి మనసంతా రాంచోళీయే ఆక్రమించుకుని ఉన్నాడు.

ఇంకా ఇంకా పరుగులాంటి నడకసాగించాడు. అమ్మయ్య ఇప్పుడు రాంచోళీ అయిపోయాడు వాడు.

* * *

ఆమెకది ప్రమాదమా అంటే ప్రమాదం కాదు.

వాడికది ప్రమోదమా అంటే ప్రమోదం కాదు.

వాడు ఆ అమ్మాయిని ఢీ కొనడం. ఆ అమ్మాయి నేలమీదపడిపోవడం క్షణంలో జరిగిపోయింది.

చిరిగిపోయిన లాగు. మట్టి కొట్టుకుపోయిన చొక్కా. చింపిరి జుట్టు గుంటలు పడ్డ కళ్ళతో వాడు.

క్రిందపడ్డ పుస్తకాలు ఏరుకోవటమో. చెదిరిపోయిన లంగా సర్దుకోవడమో తెలియక బిత్తరపోతూ ఆ అమ్మాయి.

బొమ్మలు.... బొమ్మలు. పోస్టర్లు వదిలి వాడి మనసుని ఆక్రమించుకునేవి నగ్న నృత్యాలు చేస్తున్నాయి. మార్కులు వేస్తున్నాయి వాడికి ఆమె భయం. అసహ్యం ముంచెత్తగా వీలయినంత చీదరగా చూసింది వాడికేసి.

"నేను జెర్రినా. పామునా. తేలునా? మనిషిని కానా? మగాడ్ని కానా.... నాకేసి ఎందుకలా చూడ్డం...." వాడు ఉక్రోషం పెల్లుబుకుతుంటే పొగరు చూపిస్తూ తలెగరేశాడు.

ఆ అమ్మాయి వంగింది పుస్తకాలు ఏరుకోడానికి.

చెదిరినవోణీ మాటున పొంగిన గుండెలకేసి వీలైనంత ఆబగా చూశాడు వాడు.

"ఆడాళ్ళని అందుకే పుట్టిస్తాడు దేవుడు...." రాంచోళీ చెవిలో రొదపెడుతున్నట్టయింది వాడికి "నేను రుచి చూశా" రాంచోళీ మీద అసూయగా ఉంది వాడికి.

అంతలో వాడి బొడ్లోంచి జారి కింద పడింది చాకు. అది చూసి ఆమె అరిచింది. అరవకు అని అసహనంగా శాసించాడు వాడు. ఆమె ఒకానొక వెర్రికేకతో భూమి. ఆకాశం ఏకం చేసింది

వాడు ఆ అమ్మాయి మీదకు లంఘించాడు.

రుచి చూడమంటూ మనసులో నగ్న నర్తకులు వాణ్ణి ఎగసన దోస్తున్నారు. అజ్ఞానాన్నంతాపిడికిళ్ళలోకితెచ్చుకున్నాడు వాడు. నడిరోడ్డు.... పట్టపగలు.... కొందరు వాణ్ణి వారించడానికి ముందుకురకబోయారు.

ఆమె గుంజుకుంటున్న కొద్దీ వాడు మగాడయిపోతున్నాడు.

ఆమె రక్తంతో నేల తడిసింది.

"అమ్మా!" అని శక్తికూడగట్టుకుని అరిచింది రాధ. సమాజం వింది — జాలి పడింది. అయ్యయ్యోఅనుకొంది. కానీ పాపం — అది సత్తికంటె అట్టడుగున పడి వుంది. సమాజం కళ్ళెం క్రింది స్థాయిలో రాంచోళీ చేతిలో వుంటే పైస్థాయిలో సుభద్రాదేవి గుప్పిట్లో వుంది.

